— ధర్మో రక్షతి రక్షితః —




ఆధ్యాత్మికతే జీవన మార్గం

# లహరి

T MEDIA అనుబంధం

॥ ఆధ్యాత్మిక తెలుగు దినపత్రిక ॥

| స్థాపన : 2026 | సంపుటి : 01 | సంచిక : 01 | ఆదివారం | 25 ఆగస్టు 2026 | పేజీలు : 08 | వెల : ₹ 5.00 |
|---|---|---|---|---|---|---|




## భక్తి, బలం, ధైర్యం, సేవకు ప్రతీక
# శ్రీ ఆంజనేయ స్వామి



భక్తి, బలం, ధైర్యం, సేవకు ప్రతీకగా నిలిచిన దేవుడు శ్రీ ఆంజనేయ స్వామి. వాయుదేవుని కుమారుడిగా, అంజనాదేవి తనయుడిగా జన్మించిన ఆంజనేయుడు రామభక్తుల్లో అగ్రగణ్యుడు. ఆయన పేరు స్మరించినంత మాత్రాన భయం తొలగి మనసుకు ధైర్యం కలుగుతుందని భక్తుల విశ్వాసం.

### రామభక్తికి నిలువెత్తు రూపం

శ్రీరాముని సేవ చేయడమే తన జీవిత లక్ష్యంగా భావించిన హనుమంతుడు, సీతమ్మను వెతికి లంకకు చేరి తన అపారమైన శక్తిని ప్రపంచానికి చాటాడు. సముద్రాన్ని దాటి, రావణుని రాజ్యంలో ధైర్యంగా నిలబడి, శ్రీరాముని సందేశాన్ని సీతమ్మకు అందించాడు.

### సంజీవని పర్వతాన్ని మోసిన మహావీరుడు

లక్ష్మణుడు యుద్ధంలో మూర్ఛపోయినప్పుడు ప్రాణాలను కాపాడేందుకు సంజీవని మూలిక కోసం బయలుదేరిన ఆంజనేయుడు, మూలికను గుర్తించలేక ఏకంగా పర్వతాన్నే మోసుకొచ్చాడని రామాయణ గాథ చెబుతుంది. ఇది ఆయన భక్తికి, సంకల్పబలానికి ప్రతీక.

## శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ



తిరుమల శ్రీవారి ఆలయ పవిత్రోత్సవాల్లో భాగంగా శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ జరిగింది.

ఈ సందర్భంగా ఉదయం యాగశాలలో హోమాలు తదితర వైదిక కార్యక్రమాలు చేపట్టారు.

ఆ తర్వాత సంపంగి ప్రాకారంలో వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం వేద ఘోష, మంగళవాయిద్యాల నడుమ శ్రీవారి మూలవర్లకు, ఉత్సవ మూర్తులకు, జయవిజయలకు, గరుడాళ్వారుకు, వరదరాజస్వామివారికి, వకుళమాత అమ్మవారికి, ఆనంద నిలయం, యాగశాల, విష్వక్సేనులువారికి, యోగనరసింహస్వామివారికి, భాష్యకార్లలకు, పోటు తాయారకు, ధ్వజస్తంభం, బలిపీఠం, శ్రీభూవరాహస్వామివారికి, శ్రీ బేడి ఆంజనేయస్వామివారికి పవిత్రమాలలు సమర్పించారు.

అనంతరం సాయంత్రం 6 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు.

రాత్రి 8 నుంచి 11 గంటల వరకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు జరుగనున్నాయి.

తిరుమలలో 15-16 శతాబ్దాల వరకు జరిగినట్టు ఆధారాలున్నాయి. 1962వ సంవత్సరం నుంచి దేవస్థానం ఈ ఉత్సవాలను పునరుద్ధరించింది.

## ఈ రోజు పంచాంగం

### మంగళవారం, ఆగస్ట్ 25, 2026

శ్రీ పరాభవ నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష ఋతువు, శ్రావణ మాసం, శుక్ల పక్షం.

| | | |
|---|---|---|
| తిథి | : | ద్వాదశి ఉదయం 06:21 వరకు, ఆ తర్వాత త్రయోదశి |
| నక్షత్రం | : | ఉత్తరాషాఢ రాత్రి 10:51 వరకు |
| యోగం | : | సౌభాగ్య ఉదయం 07:40 వరకు |
| కరణం | : | కౌలవ ఉదయం 06:21 వరకు, తైతిల సాయంత్రం 07:13 వరకు |

| సూర్యోదయం | సూర్యాస్తమయం |
|---|---|
| 06:00 AM | 06:36 PM |

| అశుభ సమయాలు | | | శుభ సమయాలు |
|---|---|---|---|
| రాహుకాలం | : | 03:22 PM – 04:56 PM | అభిజిత్ ముహూర్తం |
| యమగండం | : | 09:10 AM – 10:44 AM | 11:53 AM – 12:43 PM |
| వర్జ్యం | : | రాత్రి సమయంలో ఉంటుంది | |

## ఈ రోజు ప్రత్యేకత



- **భౌమ ప్రదోష వ్రతం:** శివారాధనకు అత్యంత విశిష్టమైన ప్రదోష వ్రతం రేపు మంగళవారం (భౌమవారం) రావడం వల్ల దీనిని భౌమ ప్రదోషం అంటారు. జాతకంలో కుజ దోషాలు ఉన్నవారు ఈ రోజు శివుడిని పూజిస్తే మంచిది.

- **ఓణం పండుగ ప్రారంభం:** కేరళలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఓణం పండుగ సంబరాలు రేపటి నుంచే ప్రారంభమవుతాయి.



## నాలుగు ఆవులు



ఒక ఊరిలో నాలుగు ఆవులు ఎంతో స్నేహంగా ఉండేవి. కలిసికట్టుగా మేస్తూ, కలిసే తిరుగుతూ ఉండేవి. అందువల్ల వాటిని చూసి అడవి జంతువులు కూడా దగ్గరకు రావడానికి భయపడేవి.

ఒకసారి వాటి మధ్య చిన్న గొడవ జరిగింది. ఆ గొడవ కారణంగా నాలుగు ఆవులు విడిపోయాయి. ఒకకొక్కటి ఒక్కో చోట మేయడం ప్రారంభించాయి.

అదే అదునుగా భావించిన ఒక సింహం, నాలుగు ఆవులను ఒకొక్కటిగా వేటాడి చంపేసింది.

**నీతి:** కలిసిమెలిసి ఉంటే ఎలాంటి కష్టాన్నైనా ఎదురోవచ్చు. ఐకమత్యమే బలం.